వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 21 ఫిబ్రవరి 2024

స్పందించిన అధికారులు

రైల్వేకోడూరు అర్బన్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:

రైల్వేకోడూరు పంచాయతీ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. మంగళవారం నుంచి మురుగు కాలువలపై మూతలు వేసే పనులు ప్రారంభించారు. మురుగు కాలువుల నుంచి అనేక రోగాలతో సతమతమవుతున్నారు. ఈ మురుగు కాలువలపై మూతల పనులు ప్రారంభించడంతో కాస్త ఉపశమనం కలుగుతుందనే యోజనలో పంచాయతీ ప్రజలు ఆనందంగా ఉన్నట్లు తెలుస్తుంది. పంచాయతీ అధికారులు ఈ మురికి కూప్పలపై పూర్తిస్థాయిలో మూతలు వేసి,ప్రజలకు వ్యాధులు భారి నుంచి కాపాడాలని కూడా కోరుతున్నట్లు తెలుస్తుంది. ఇదేవిధంగా పంచాయతీలో వీధుల్లో పేరుకుపోయిన మురికి కూప్పలను కూడా పరిశుభ్రపరిచి పంచాయతీ ప్రజలకు అనారోగ్యాన్ని లేకుండా చేయాలని కూడా పంచాయతీ ప్రజలు కోరుతున్నట్లు తెలుస్తుంది.

సిఎంను వివాహానికి ఆహ్వానించిన ఏపిఎండిసి ఎండీ, ఆకేపాటి సోదరులు

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డిని తన సోదరుని కుమారుడి వివాహానికి రావాలని జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి మంగళవారం ఆహ్వానించారు. సీఎం నివాసా నికి వెళ్లి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. రా ష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఎండీ వెంకట రెడ్డి కుటుంబంతో ఆకేపాటి సోదరుడు అనిల్‌కుమార్‌రెడ్డి కుమారునికి వివాహం ఖాయమైంది. మార్చిలో జరగనున్న ఈ కార్యక్రమానికి తప్పక రావాలని సీఎంను కోరినట్లు ఆకేపాటి తెలిపారు.

సీఎంతో ఆకేపాటి, సురేష్‌బాబు భేటీ

ఉమ్మడి కడప జిల్లాలో రాజకీయ పరిస్థితులపై కడప మేయర్, రాయలసీమ జిల్లాల సమన్వయకర్త సురేష్‌బాబు, జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి మంగళవారం తాడేపల్లిలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని కలిసి రాజకీయ పరిసి థులను వివరించినట్లు తెలిసింది. కడప నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై ఆరా తీసినట్లు సమాచారం.

ఎన్నికల నియమావళి తప్పక పాటించాలి

ఎన్నికల అధికారుల ఒక్కరోజు శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ విజయ్‌రామరాజు

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు, పాల్గొన్న అధికారులు

కడప ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు.. రానున్న సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఎన్నికల నిర్వహణ అధికారులను ఆదేశించారు. మంగళవారం కడప జిల్లా పరిషత్ సభా భవనంలో సాధారణ ఎన్నికలు-2024 లకు సంబంధించి ఈఆర్‌ఓలు, సబ్ డివిజనల్ పోలీసు అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్స్, వీడియో సర్వైలెన్స్ టీమ్స్, వీడియో వ్యూయింగ్ టీమ్స్ మొదలైన ఎన్నికల ప్రవర్తన నియమావళి సిబ్బంది, అసెంబ్లీ నియోజకవర్గాల మాస్టర్ ట్రైనర్స్‌కు కడప నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి కాలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు... అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అదనపు ఎస్పీ (అడ్మిన్) సుధాకర్ బాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి, మెప్మా పీడీ సురేష్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనా అధికారి సురేష్‌కుమార్, డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి జే.సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయరామరాజు మాట్లాడుతూ... మరో కొన్ని రోజుల్లోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నాకున్న నేపథ్యంలో.. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి సంసిద్ధం కావాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సాధారణ ఎన్ని కల నిర్వహణను అత్యంత ప్రాధాన్యతతో, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారు లు, సిబ్బంది పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పక పాటించాలన్నారు. అందులో ముఖ్యంగా ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ.. పార దర్శక ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన 24 గంటలలోనే పార్టీలకు సంబంధించిన గుర్తులు, రాజకీయ పార్టీల నేపథ్యం ఉన్న పర్సన్స్‌కు సంబందించిన ఫోటోలను ఆయా ప్రభుత్వ కార్యాలయా లు, ప్రైవేటు, పబ్లిక్ ప్రదేశాలలో పూర్తిగా తొలగించాలన్నారు. ఎన్నికల విధి నిర్వ హణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తూ.. చిత్తశుద్ధితో, భాధ్యతాయుతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మాస్టర్ ట్రైనర్లు పోలింగ్ అధికారులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా డీఎస్పీ లు, పోలీస్ సిబ్బంది, ఎన్నికల విధులకు హాజరయ్యే వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లాలో ఉత్కంఠగా రాజకీయం..!

అన్నమయ్య ప్రతినిధి – ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతూ ఉత్కంఠ రేపుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ త్వరలో వెలువడనుండడంతో అభ్యర్థిత్వం దక్కించుకునే యోచనతో ఆశావహులు వ్యూహాలు పన్నుతున్నారు. జిల్లాలో వైసిపి అభ్యర్థులకు సంబంధించి ఒకటి రెండు అసెంబ్లీ సెగ్మెంట్స్‌ను మినహాయిస్తే మిగిలిన సెగ్మెంట్ల అభ్యర్థులు ఖరారైనట్టే. ఎంపి పి.మిథున్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కన్నుసన్నల్లో అన్నమయ్య జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్స్‌కు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై ఇప్పటికే ఓ అంచనాకు ఆ పార్టీ వచ్చింది. తెదేపా..జనసేన అభ్యర్థులకు సంబంధించి పొత్తులతో అభ్య ర్థుల జాతకాలు ముడిపడ్డాయి. విపక్ష తెలుగుదేశం పార్టీ మాత్రం అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తుంది. అందుకే ఈ పార్టీలో కూడా అభ్యర్థులకు సంబంధించి ఒక క్లారిటీ ఉన్నా రాజకీయ పరిస్థితులను బేరీజు వేసుకున్న తరువాత అధికారిక ప్రకటన చేసే యోచనలో ఉన్నట్టు సమాచారం. పొత్తులకు సంబంధించి ఓ నిర్ణయానికి వస్తే తప్ప. తెదేపా కూడా అభ్యర్థులకు సంబంధించి ప్రకటన విడుదల చేసే అవకాశాలు లేవు. అయితే జనసేనతో పాటు బిజెపితో కూడా పొత్తు అంశాలు ముడిపడి ఉండడంతో అభ్యర్థుల ప్రకటన మరికొన్ని రోజులు పట్టే పరిస్థితులున్నట్టు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పార్టీ ఎటు పోతుందో.. రాజకీయం ఎటు మారుతుందో.. తెలీదు కాని అధిష్ఠానం వద్ద ఆర్థిక బలాన్ని ఎర చూపడం, రాజకీయ ప్రముఖుల సిపార్సులు.. పైరవీలకు తెదేపా అభ్యర్థిత్వం ఆశిస్తున్న ఆశావహులు తెరలేపుతున్నారు. టికెట్టు ఇస్తే మా మద్దతు ఇస్తామంటూ పార్టీ అధిష్ఠానానికే ఆశావహుల ఆత్మీయులు ఆల్టిమేటం జారీ చేస్తున్న వైనాలతో పార్టీపై అంకితభావం కంటే ఆర్థికత, అంగబలం, బంధుబలమే ప్రధానంగా చేసుకొని రాజకీయాలు చేసేందుకు ఏ మాత్రం వెనుకాడని పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. ఆశావహుల రాజకీయ చేష్టలు చూస్తుంటే ఎన్నికల సమయంలో ప్రజలను ఏదో రీతిన మభ్యపెట్టి రాజకీయంగా లబ్ది పొందాలన్న పదవీ కాంక్షే కనిపిస్తుంది. దీంతో ఆదర్శ రాజకీయాలు ఇక కనుమరుగైనట్టుగానే భావించక తప్పదు. అధికార వైసిపి పార్టీ అన్ని పార్టీల కంటే ముందుగానే విడతలు విడతలుగా జాబితాలను విడుదల చేయడం జరుగుతూ వస్తోంది. ఇప్పటికే కొంతమంది అభ్యర్థులను జిల్లాలో ఖరారు చేస్తూ ప్రకటనలు విడుదల చేయడం జరిగింది. మిగిలిన అభ్యర్థుల ఎంపిక కూడా ఈ క్షణమా ఇంకొక క్షణమా అంటూ ఊరిస్తున్నది. అభ్యర్థులకు సంబంధించి వైసిపి అధిష్ఠానం దాదాపుగా ఖరారు చేసి మదిలో పెట్టుకున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే పార్టీలను ప్రక్కన పెడితే ఆశావహులు కొంతమంది గ్రామానికి ఎక్కువ.. పంచాయితీకి తక్కువ అనే వారు నియోజకవర్గాలు, పార్లమెంటులో స్థానాలు ఆశించడం చూస్తూంటే నక్క నాగలోకం వైపు పరిగెత్తినట్టు ఉంది. ఆశావహుల్లో కొంతమందికి నియోజక వర్గంలో ఓటు లేదు సరికదా నియోజకవర్గంలో ఉండే గ్రామాలు తెలియవు. ప్రజ లైతే అసలే తెలీదు. డబ్బులు ఎరచూపి ప్రజలను ప్రలోభపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థిత్వమే ప్రధాన లక్ష్యంగా చేసుకొని రాజకీయ కార్యకలాపాలకు శ్రీకారం చుడుతూ పేద ప్రజల బలహీనతను ఆధారం చేసుకొని రాజకీయ లబ్ధికి యత్నిస్తుండడం సర్వసాధారణంగా మారుతోంది. దీంతో పార్టీ కోసం పనిచేస్తూ వస్తున్న వారి సేవలు కొట్టుకుపోతున్నాయి. ఏది ఏమైనా ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల్లో అంకితభావానికి ప్రాధాన్యత ఇవ్వకుంటే భవిష్యత్తులో ఏ పార్టీ అయినా తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు. రానున్న ఎన్నికల్లోనైనా అంకితభావం కలిగిన నేతలను ఆయా పార్టీల అధిష్ఠానాలు గుర్తిస్తాయా? లేదా అన్నది? వేచి చూడాలి.

దేశానికే ఆదర్శం వాలంటరీ వ్యవస్థ

ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, ఫిబ్రవరి 20, ప్రభాత వార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సచివాలయ వాలంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని వైఎస్ఆర్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని దశరథరామిరెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన రాయచోటి మున్సిపాలిటి పరిధిలోని 417 మంది వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవామిత్ర మూడు కేటగిరీల్లో ప్రభుత్వం వరుసగా నాలుగవ ఏడాది అవార్డులతో సత్కరిస్తోందన్నారు. వివక్ష, అవినీతికి తావులేకుండా వాలంటరీ వ్యవస్థ పని చేస్తుందన్నారు. గ్రామ, వార్డు వాలంటీర్లు తమ పరిధిలోని కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలిచి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందివ్వా లన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పురస్కారాలతో వాలంటీర్లు స్ఫూర్తిగా పని చేయా లని ఆయన సూచించారు. రూ. 2.55 లక్షల కోట్లు నిధులను వివిధ సంక్షేమ ఫలాలను రాష్ట్ర ప్రజలకు అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుం దన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలో ఒక లక్ష కుటుంబాలతో నేరుగా తము మమేకమైమన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చెప్పిన దానికన్నా ఎక్కువగా సంక్షేమం, అభివృద్ధి పనులు చేసింది కాబట్టే ధైర్యంగా ప్రజలను ఓట్లు అడిగే హక్కు వైసిపికి ఉందన్నారు. జగన్‌కు ప్రచార సారథులు, ప్రజలు అక్క చెల్లెమ్మలు, ప్రభుత్వ పథకాల లబ్ది దారులేనన్నారు. టిడిపి దగ్గర కౌరవ సైన్యం ఉందని, సీఎం జగన్ పద్మవ్యూహంలో చిక్కుకునే అభిన్యుడు కాదని, అర్జునుడన్నారు. జగన్‌కు కృష్ణుడి రూపంలో ప్రజలు ఉన్నారన్నారు. జగన్ మళ్లీ సీఎం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉండాలని శ్రీకాంత్‌రెడ్డి కోరారు. అనంతరం ప్రతి వాలంటీర్‌ను పేరు పేరునా పలకరిస్తూ శ్రీకాంత్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మార్కెట్ కమిటి చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్‌ఖాన్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కొలిమి హరూన్, పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, జెసిఎస్ కన్వీనర్ నిస్సార్, మాజీ కో ఆప్షన్ జాఫర్ అలిఖాన్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, సాలివాహన సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, గంగిరెడ్డి, జావీద్, అమీర్, మున్సిపల్ ఆర్ఐ మల్లిఖార్జున పాల్గొన్నారు.

అంతా కల్తీ-అనారోగ్యాలతో ప్రజలు

రైల్వేకోడూరు,అర్బన్, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:

ముందే కల్తీలతో ఉన్న ఆహార పదార్థాలను తిని జనాలు పలు రోగాల బారిన పడి సతమతమవుతున్నారు.ఈ నేపథ్యంలో జీవన ఉపాధి విక్రయిదారులు, రోడ్డుపైన పెట్టి ,వాటికి నిండిన దుమ్ము,ధూళితో కలిపి ప్రజలకు రోగాలను అమ్ముతున్నారు. వీటిపట్ల చర్యలు తీసుకోవలసిన ఫుడ్ కంట్రోల్ అధికారులు కళ్ళు మూసుకుని ఉండడంతోనే ఇలాంటి పదార్థాలన్నీ వీధి రోడ్లపై విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. కోడూరు పట్టణంలో ఎలాంటి మూతలు కూడా లేకుండా పెట్టి విక్రయిస్తున్నారు.ప్రజలు వీటిని అధికంగా తిని పలు రోగాల బారిన పడుతున్నట్లు తెలుస్తుంది. ప్రజలకు విక్రయించే తినుబండారాలను ఎలాంటి పరిశుభ్రత లేకుండా తయారు చేయడం ఒక ఎత్తు అయితే,వాటిని రోడ్డుపైనే పెట్టి గంటలు తరబడి దుమ్ము,దూళితో నింపి విక్రయించడం మరి దారుణంగా ఉంది.ఉన్న రోగాలనే నయం చేసుకోలేక సతమతమవుతుంటే ప్రజలు మళ్ళీ ఇలాంటి వాటిని కొనుగోలు చేసి తినడంతో నానా రకాల ఊపిరితిత్తులు, కిడ్నీలు,గుండె జేబ్బులు వంటి భారిన పడి ఇబ్బంది పడుతున్నారు. వీటిని అదుపు చేయాల్సిన సంబంధిత ఫుడ్ కంట్రోల్ అధికారులు చూస్తూ ఉన్నారంటే వీరి నుంచి వీరికి అందాల్సిన నెల వారి ముడుపులు అందుతున్నట్లే తెలుస్తుంది.దీనికి తోడు వీధిలో పెట్టి దుమ్ముతో కూడిన కలుషిత పదార్థాలను విక్రయించుకునేందుకు పంచాయతీ వారు కూడా బాగానే సహకరిస్తున్నట్లు తెలుస్తుంది.ఈ విషయమై ఫుడ్ కంట్రోల్ అధికారిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన ఫోను లిఫ్ట్ చేయడం లేదు.

పేదింటి ఆడపిల్లకు ఆర్థిక పెన్నిధి

వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీతోఫా నిధుల విడుదల కార్యక్రమంలో కలెక్టర్ విజయ్‌రామరాజు

కడప ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

వైఎస్ఆర్ కల్యాణమస్తు, షాదీ తోఫా పథకం.. పేదింటి ఆడపిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే అపురూపమైన ఆర్థిక పెన్నిధి.. అని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్సార్ కళ్యాణ మస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం 5వ విడత ఆర్థిక సాయాన్ని.. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా బటన్ నొక్కి.. లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ వీసి హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు.. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతిలు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం.. ఈ పథకానికి సంబంధించి వైఎస్ఆర్ జిల్లాలో వివాహం చేసుకున్న అర్హులైన 530 జంటలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 4,32,35,000 లను మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అతిథులతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు, చదువును ప్రోత్సహించడం కోసం పదో తరగతి నిబంధనను అమలు చేస్తూ.. ఆడపిల్లల బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఏడాదిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ పథకానికి సంబంధించి అర్హులను ఎంపిక చేసి.. లబ్దిదారులకు కళ్యాణమస్తు, షాదీ తోఫాలను పెళ్లినకుమార్తె తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. అరులైన వారు పెళ్లి అయిన 60 రోజుల్లోపు http://gsws-nbm.ap.gov.in ద్వారా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనంతరం అధికారులు దరఖాస్తులను పరిశీలించి.. క్షేత్రస్థాయిలోనూ విచారించి అర్హుల జాబితాను ప్రకటిస్తారన్నారు. అలాగే, రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పి. రామసుబ్బా రెడ్డి, డి ఆర్ ఓ గంగాధర్ గౌడ్, సాంఘిక సంక్షేమ శాఖ, డీఆర్డీఏ, మెప్మా, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, లబ్ది పొందిన వధూవరులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముస్లీంలతో మండిపల్లి కుటుంబానికి విలువ కట్టలేని బంధుత్వం

పదవులు ఉన్నా లేకున్నా ప్రాణం ఉన్నంత వరకు ముస్లీంలకు తోడుంటా ...అబద్దాలు, మోసం చేసి పబ్బం గడుపుకునే వ్యక్తిని కాదు

సర్జాజీ స్వగృహంలో ఆత్మీయ సమావేశంలో మండిపల్లి



రాయచోటి, ఫిబ్రవరి 20, ప్రభాత వార్త

రాయచోటి ముస్లీం మైనార్టీలతో మండిపల్లి కుటుంబానికి విడదీయరాని ఆత్మీయ బంధం ఉందని, మండిపల్లి కుటుంబీకులు అనునిత్యం ముస్లీంలతో సొంత అన్నదమ్ముల్లాగా మెలుగుతామని మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని ముస్లీం మదగురువు సర్జాజీ షర్పు ద్దీన్ స్వగృహంలో ఏర్పాటు చేసిన ముస్లీం ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాయచోటి ముస్లీం మైనార్టీలకు సంబంధించిన పలు అంశాలు చర్చకు రావడం, ముస్లీం పెద్దలు పలు అనుమాలను వ్యక్తం చేశారు. మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాయచోటి ముస్లీం మైనార్టీల ఆర్థిక విద్యాభివృద్ధికి తాను ఎల్లవేళలా తోడుంటానని, ప్రతిసారి అబద్దాలు చెప్పు కొంటూ, సామాజిక వర్గాలను నియోజకవర్గ ప్రజలను మోసం చేసే వ్యక్తిత్వం మండి పల్లి కుటుంబానిది కాదని స్పష్టం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడితే రాయచోటి పట్టణంలోని హిందూ ముస్లీం క్రిష్టియన్లతో పాటు సామాజిక వర్గాన్ని న్యాయం చేకూరే విధంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. రాయచోటి తెలుగుదేశం పార్టీ కోసం రానున్న ఎన్నికల దృష్ట్యా ఏ విధంగా ముందుకెళ్లాలో ముస్లీం మైనార్టీలతో చర్చించారు. ఆత్మీయ సమావేశంలో హుసైని, అమీర్, ఉస్మాన్, తాలిబ్, ఖదీర్, షంషీర్, పలువురు ముస్లీం పెద్దలు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించని సచివాలయ సిబ్బంది

ఇబ్బందులు పడుతున్న ప్రజలు

వీరబల్లి, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త :



సిబ్బంది లేక ఖాళీగా ఉన్న మట్లి సచివాలయం

మండలంలోని గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న సిబ్బంది సమయపాలన పాటించకుండా తమకు ఇష్టానుసారంగా విధులకు హాజరు కావడంతో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. చుట్టు పక్కల గ్రామాల వారు సచివాలయాల దగ్గర పడిగాపులు కాస్తూ అధికారుల కోసం ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా మట్లి సచివాలయంను స్థానిక విలేకరులు సందర్శించగా ఉదయం 10.30 దాటినా 11 గంటల సమయం కావస్తున్నా విధులకు హాజరు కావడం లేదు. అక్కడ హాజరైన గ్రామస్తులు వివిధ రకాల పనిమీద వచ్చిన ప్రజలు సిబ్బంది కోసం ఎదురు కాపులు కాయాల్సి వస్తుంది. ఆ గ్రామ సర్పంచ్ సోమారపు నాగార్జునచారి మాత్రం తమ విధులకు 9 గంటలకే హాజరు కావడం జరిగింది. అదే విధంగా కార్యదర్శి కూడా 9 గంటలకు హాజరైయ్యారు. సిబ్బంది మాత్రం సమయపాలన పాటించకుండా తమకు నచ్చినట్లు సమయంలో వస్తూ పోతున్నారు. ఈ విధంగా మట్లిలోనే కాకుండా మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో, సచివాలయల్లో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. జగనన్నత ప్రజల కోసం జాతిపిత మహాత్మగాంధీ కన్న కలలు నెరవేర్చాలనే ఉద్దేశంతో సచివాలయాలు ఏర్పాటు చేస్తే సిబ్బంది మాత్రం విధులలో నిర్లక్ష్యం వహించి నీరు గారుస్తున్నారు. ప్రజలకు సరైన సలహాలు సూచనలు ఇవ్వకుండా పని చేయ కుండా పిచ్చాపాటి మాటలతో కాలయాపన చేయిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు, సచివాలయాలను సందర్శించి సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలను కోరుతున్నారు.

పదవ తరగతి ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయాలి

– కడప ఆర్‌జెడి ఎద్దుల రాఘవరెడ్డి

రాయచోటి, ఫిబ్రవరి 20, ప్రభాత వార్త :

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయాలని కడప పాఠశాల విద్య ఆర్‌జెడి ఎడ్యుకేషన్ ఎద్దుల రాఘవరెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా విద్యాధికారి యు. శివప్రకాశ్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం స్థానిక మాసాపేట సాయిశుభ కళ్యాణ మండపంలో అన్నమయ్య జిల్లా మండల విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పదో తరగతి పరీక్షల ఉత్తమ ఫలితాల కోసం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఎంత మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధికారులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చదివిస్తున్నారో వారు చెయ్యి ఎత్తండి అని అడుగడునా సమావేశంలో సుమారు 400 మంది మండ విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉండగా అందులో కేవలం పది మంది మాత్రమే చేయి ఎత్తడంతో వారిని ప్రత్యేకంగా అభినందించారు. పిల్లలకు చదువు చెప్పడం సేవగా భావించాలని సూచించారు. అదే మీ పిల్లలు అయితే ప్రభుత్వ బడుల్లో చదువుతున్నట్లయితే వారి చదువు పట్ల ప్రత్యేక దృష్టి సారించరా అని ప్రశ్నించారు. పదవ తరగతి విద్యార్థికి కనీసం తెలుగు పుస్తకం చదవడం రాకపోతే తప్పేవరిదని అర్థం చేసుకోవా లన్నారు. పరీక్షలు దగ్గర పడు తున్నాయని, నాణ్యమైన విద్యను అందించే టీచర్లపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత ప్రధానోపా ధ్యా యులపై ఉంద న్నారు. నూతన సాంకేతికను ఉపయోగించి బోధించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. మదన పల్లె డివైఇఒ శ్రీరామ్ పురుషోత్తం, ఏడి ప్రసాద్ బాబు మాట్లాడుతూ విద్యార్థులను సొంత బిడ్డలుగా భావించి నాణ్యమైన విద్యను అందించి వారిని ఉన్నత స్థాయికి తీసుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి నాగమునిరెడ్డి, సార్వ త్రిక విద్య జిల్లా సమన్వయ కర్త శ్రీనివాస రాజు, సర్వశిక్ష అభియాన్ సెక్టోరియల్ అధికారులు కరుణాకర్, రాధమ్మ, చంద్రశేఖర్ నాయక్, షమీవుల్లా, డిసిఇబి సభ్యులు అత్తార్ రియాజ్, కిరణ్ కుమార్‌రెడ్డి, పొట్టిరెడ్డి, అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ జడ్పిమండల విద్యాధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు, కెజిబివి ఆదర్శ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

యునైటెడ్ ప్రవాస యాదవ కమ్యూనిటి కువైట్ వారి సహకారంతో వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెవి లక్ష్మిదేవి నరసింహులు యాదవ్ దంపతుల కుమారుడు చెవి నాగేంద్ర యాదవ్ 24వ పుట్టినరోజు సంధర్భంగా ప్రొద్దుటూరు లోని వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమం సేవా వృద్ధాశ్రమంలో మంగళవారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శూలం లక్ష్మిదేవి మాట్లా డుతూ ఇలాంటి పుట్టినరోజులు, పెళ్లిరోజులు వృధాగా ఖర్చు చేయకుండా వృద్ధులకు అన్నదానం చేయడం గర్వించదగ్గ విశయమని కొనియాడారు.

కడప కలెక్టరేట్ ధర్నాలో ప్రొద్దుటూరు ఎన్జీఓ ఉద్యోగులు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

కడప ఏపీ జాక్ ఆధ్వర్యంలో మంగళవారం కడప కలెక్టరేట్ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమంలో ప్రొద్దుటూరు తాలుకా అధ్యక్షులు కేజె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు నుండి బస్సులో వెళ్లిన ఉద్యోగులు సుమారు 300 మంది నిరసనగలంతో కదం తొక్కారు. ఈ ధర్నా కార్యక్రమంలో ప్రొద్దుటూరు తాలుకా సెక్రటరి జె.రామసుబ్బయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ సదాశివయ్య, వైస్ ప్రెసిడెంట్ జయంతి, సంధ్యా, మధు, శివరామానుజ, నాగరాజు, జాయింట్ సెక్రటరీ సంధ్యారాణి, పెన్శనర్ల సెక్రటరీ వెంకటయ్య, పెన్శనర్స్ సభ్యులు స్టేట్ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్, డిఇసి మెంబర్స్ సరస్వతి, ఉమా మహేశ్వర రెడ్డి, మహేశ్వరయ్య, ఉమెన్ వింగ్ చైర్మెన్ జయమ్మ, కన్వీనర్ సుజాత, గవర్నమెంట్ హాస్పిటల్ పిపి యూనిట్ నుండి పాపిరెడ్డి, వివిధ డిపార్ట్ మెంట్ల నుండి భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వారందరికి రఘురామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

4వ వార్డులో మునుపెన్నడూ జరగని అభివృద్ధి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 4వ వార్డులో వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల రెడ్డి ఆధ్వర్యంలో మునుపెన్నడూ జరగని అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, సతీమని రాచమల్లు రమాదేవిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీని ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఈ సంధర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగో వార్డులో ప్రజలు ఆప్యాయతతో తమను ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. ప్రతి కుటుంబం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పధకాల వల్ల లబ్ది చేకూర్చిన వైనాన్ని గుర్తు చేస్తుంటే సంతోషంగా ఉందన్నారు. నాడు నేడు పధకం ద్వారా సుమారు రెండున్నర కోట్లతో పాఠశాలలో అభివృద్ధి చేశామని తెలిపారు. వార్డులో సంక్షేమం ద్వారా లబ్ది చేకూరిందన్నారు. వైఎంఆర్ కాలనీ ఎంట్రెన్స్‌లో అభివృద్ధి చేశామని, సున్నపుబట్టి వీధిని పేరుమార్చి ప్రగతి భవన్‌గా ఏర్పాటుచేసి ప్రజలకు కావాల్సిన మౌళిక వసతులు ఏర్పాటు చేశామన్నారు. స్థానిక కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి ఈ ప్రాంత ఆర్యవైశ్యులు, ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో నిత్యం పాలుపంచుకుంటున్నారని అభినందించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టికి ఆశీర్వదించేందుకు ఈ ప్రాంత ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో యువ నాయకులు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారురెడ్డి మరియు సతీమని పాతకోట కృష్ణవేణి, మున్సిపల్ చైర్‌పర్సన్ భీముని పల్లె లక్ష్మిదేవి నాగరాజు, పోలీస్‌కంప్లైంట్ అధారిటి సభ్యులు కాకర్ల నాగశేశారెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు, కౌన్సిలర్లు షేక్ కమాల్‌బాష, భూమిరెండ్డి వంశీధర్ రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మల్లికార్జునయాదవ్, బిసి కార్పొరేషన్ డైరెక్టర్లు, వైసిపి మహిళా నేతలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అమృత నగర్ వాసులకు తోడుగా ఉంటా

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని పేద తరగతికి చెందిన అమృతనగర్ వాసులకు కష్టాల్లోనూ సుఖాల్లోను అన్ని రకాలుగా నేటి నుండి తోడుగా నిలుస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భరోసా కల్పించారు. మంగళవారం అమృతనగర్‌కు చెందిన పెట్లు సుబ్బయ్యతో పాటు 200 కుటుంబాలు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సంధర్భంగా వారికి ఎమ్మెల్యే రాచమల్లు సాదారంగా ఆహ్వానిస్తూ పార్టి కండువా వేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 2014, 2019 ఎన్నికలలోనే అమృత నగర్ వాసులు తనకు అధిక మెజారిటి ఇచ్చారన్నారు. 2024లో మునుపటికన్నా అధిక మెజారిటిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పేద తరగతికి చెందిన అమృతనగర్ ప్రజలకు 100కు 100శాతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకాల లబ్ది చేకూరిందని తెలిపారు. వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలోనే అమృత నగర్ అభివృద్ధి చెందిందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. భవిష్యత్తులో అమృత నగర్ మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. నేటి నుండి పెట్లు సుబ్బయ్య వారి అనుచరులు, అభిమానులకు వైయస్సార్ కాంగ్రేస్ పార్టీలో సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తానాన్నరు. ఎవరికి ఎలాంటి కష్టం వచ్చిన స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని ప్రజల కష్ట సుఖాల్లోనూ అన్ని రకాలుగా అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్‌యాదవ్, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, లారీ ఓనర్స్ అసోసియేషన్ సెక్రటరీ సురేంద్రనాథ్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మార్తల ఓబుల్‌రెడ్డి, ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ, కృష్ణ బలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తుపాకుల వెంకటరమణ, నాటక అకాడమి డైరెక్టర్ బండారు సూర్యనారాయణ, దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర డైరెక్టర్ రాగా నరసింహులు, ఎంపిటీసీ శ్రీనివాసులు, వీరం బ్రహ్మానందారెడ్డి, కొత్తపల్లె పంచాయతీవార్డ్ మెంబర్లు మోష లక్ష్మినారా యణరెడ్డి, చికెన్ బాష మరియు వైసిపినాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శ్రీనివాసరాజును కలిసిన అతికారి క్రిష్ణ

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గ జనసేన నేత యల్లటూరి శ్రీనివాస రాజును అదే పార్టీకి చెందిన నేత అతికారి క్రిష్ణ మంగళవారం కలిశారు. జనసేన పార్టీ కార్యాల యంలో వీరిద్దరు భేటీ అయ్యారు. నియోజక వర్గంలోని పార్టీ పరిస్థితులపై చర్చించినట్లు తెలిసింది. పొత్తుల నేపథ్యంలో టికెట్ విషయంపై చర్చ సాగినట్లు సమాచారం. కార్యక్రమంలో జనసేన, టిడిపి నేతల సింగంశెటి నరేంద్ర, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గుగ్గిళ్ల చంద్రమౌళి, అదృష్టదీపుడు, భువన గిరిపల్లె నరసింహ పాల్గొన్నారు.

వెనుకబడిన విధ్యార్థులు మెలుకువలు పాటించాలి

ముద్దనూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

అభ్యసనాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా అనంతపురం, బుక్కపట్నం డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో స్టేట్ టీం రాష్ట్ర బృందం డైట్ ప్యాకల్టీ రాజేంద్ర ప్రసాద్, గణితం అబ్జర్వర్ అట్లా నరసింహారెడ్డి, తెలుగు అబ్జర్వర్ జిసి నాగప్ప కలిసి ముద్దనూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను మంగళవారం నాడు సందర్శించారు. ఈ సంధర్భంగా డైట్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ అభ్యసనాభివృద్ధి కార్యక్రమం అమలులో భాగంగా తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధన సాధన పీరియడ్లలో పాటించాల్సిన మెలకువలను తెలియజేశారు. తరగతి గదిలో వెనుకబడిన విధ్యార్థుల కొరకు తీసుకోవాల్సిన అంశములను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముద్దనూరు ఎంఈఓ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

ముద్దనూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ముద్దనూరు గ్రామంలోని భార్గవి పాఠశాల సమీపంలో వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం చోటు చేసు కుంది. ముద్దనూరు సీఐ దస్తగిరి వివరాల మేరకు అనంతపురం జిల్లా ఎల్లనూరు గ్రామానికి చెందిన షబానాను ముద్దనూరు గ్రామానికి చెందిన హుస్సేన్ వివాహం చేసుకున్నారు. స్థానికంగా విద్యుత్ ఎలక్ట్రికల్ పనులు చేస్తూ జీవనం సాగించేవారు. మంగళవారం షబానా ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడటంతో స్థానికులు పోలీసులకు, తహసీల్దార్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు ఘటన స్థలంకు చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం జమ్మలమడు గు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

డిగ్రీ కళాశాలలో రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు

మైదుకూరు పిబ్రవరి 20,ప్రభాత వార్త

మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ జంతు శాస్ర ఆధ్వర్యంలో రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించడ మైన ది. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి ప్రారం భించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరంలో అర్‌అరిసి కార్యక్రమాలల్లో భాగంగా రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని రక్త మార్పిడి సమయంలో రక్త గ్రూపు వివరాలు అవసరం కావున ప్రతి ఒక్కరూ తమ రక్త గ్రూపును తెలుసుకోవడం అవసరమని వివరించారు.రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటరు అయ్య వారు రెడ్డి మాట్లాడుతూ రక్త గ్రూపు తెలుసుకున్న విద్యార్థులందరు రక్తం అవసరము వచ్చినపుడు రక్తదానానికి సిద్ధంగా వుండి రోగుల ప్రాణాలను కాపాడా లని తెలియ చేశారు.జంతు శాస్ర అధ్యాపకులు డాక్టరు నరసింహరావు రక్తగ్రూపు నిర్ధారణా పరాక్షలు చేసే విధానాన్ని వివరించి విద్యార్థులచే రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు చేయించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీసుభాన్ సాహెబ్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటరు డా,పి.వి. కృష్ణారెడ్డి, అధ్యాపకులు డా.నవ నేశ్వర్ రెడ్డి, అనూరాధ,లక్ష్మి,శ్రీ చెన్నారాయుడు విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ నాయకులు

ఖాజీపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మండలంలోని కొమ్ములూరు గ్రామానికి చెందిన వైసీపి మండల జాయింట్ సెక్రటరీ పుత్తా విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పుత్తా విజయభాస్కర్ రెడ్డి, కొమ్ములూరు మాజీ సర్పంచ్ పుత్తా జయమ్మ, పుత్తా ఎల్లారెడ్డి, పంచాయతీ వార్డ్ మెంబర్లు చెప్పల్ రెడ్డి, పాలగిరి చిన్నారెడ్డి, షేక్ మాబుసాహెబ్, వైసిపి బూత్ కో కన్వీనర్ పోతుల గోపినాథ్‌రెడ్డి, భూమిరెడ్డి కృష్ణారెడ్డి, భూమిరెడ్డి మల్లికార్జున రెడ్డి, చల్లా సుబ్బారెడ్డి వారి అనుచర వర్గం సుమారు 100 కుటుంబాల వారు వైకాపా నుండి తేదేపాలో మైదుకూరు టిడిపి ఇన్‌చార్జీ, మాజీ టిటిడి చైర్మెన్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరారు. ఈ సంధర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో స్వచ్ఛందంగా ఏమి ఆశించకుండా పార్టీలో చేరిన వారికి అన్ని విధాల ఆదుకొని, పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఇస్తానని, అందరూ కలిసి పనిచేసి వచ్చే ఎన్నికల్లో కష్టపడి నా గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, జనసేన ఇన్‌చార్జ్ పందిటి మల్లోత్త, ఐ తటిడిపి ఖాజీపేట మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి, గోవిందు, సుబ్బయ్య, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, గంగిరెడ్డి, రాజేష్‌కుమార్‌రెడ్డి(చిన్న), పల్లె గంగాధర్, ఫరూక్, తుట్టే రాముయాదవ్, దాసరి శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ పాలనలో అభివృద్ధి శూన్యం

మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 68వ రోజు నంగనూరుపల్లె గ్రామం నందు తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పధకాల ముందస్తు మానిఫెస్టోను మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి ఆధ్వర్యం లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా కడప పార్లమెంట్ సెక్రటరీ సిద్ధారెడ్డి నాగ ముని రెడ్డి, బచ్చల వీరప్రతాప్, స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీ పార్వతమ్మ, వంశీ, మునిస్వామినాముడు, డీలర్ గుర్రప్ప, టి.గుర్రప్ప, చెల్లుబోయిన రామ కృష్ణ, బత్తల బాబు, మల్లికార్జున, రామకృష్ణ, కదిరేపల్లి గంగన్న, రవి, గురుమోహన్, చిత్రారి వెంకటసుబ్బయ్య, మేకల దస్తగిరి, నాగార్జున, వెంకట సుబ్బయ్య, చావలి ప్రతాప్, గంగయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం కార్యదర్శిగా సూర్యచంద్ర

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం యువజన సంఘం కార్యదర్శిగా పట్టు పోగుల సూర్యచంద్ర నియమితులయ్యారు. మంగళవారం రాయచోటిలో జరిగిన జిల్లా స్థాయి బిసి సదస్సులో సూర్యచంద్రకు అధికారికంగా నియామక పత్రాన్ని రాష్ట్ర సంఘం అధ్యక్షులు కె. శంకర్‌రావు అంద జేశారు. ఈ సందర్భంగా రాజం పేట అసెంబ్లీ పరిధిలో బిసిల సంక్షేమానికి ప్రధానంగా యువతను ఏకతాటిపై నడిపించేందుకు, సమస్యలు తెలుసుకుని పని చేయాలని సూర్యచంద్రకు రాష్ట్ర అధ్యక్షులు సూచించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ తనపై నమ్మ కంతో తనను కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బిసిల అభ్యున్నతికి పాటుపడతానన్నారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ, నరసింహాచారి పాల్గొన్నారు.

రాచగుడి పల్లెలో జగన్‌రాజు సమక్షంలో 60 కుటుంబాలు చేరిక

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ఒంటిమిట్ట మండలం రాచగుడిపల్లె పంచాయతీలోని గొల్లపల్లి గ్రామంలో మంగళవారం తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు రాజు సమక్షంలో 60 కుటుంబాలు తెలుగుదేశంలో చేరాయి. సిద్ధవటం మాజీ జడ్‌పిటిసి చలమయ్య యాదవ్‌తో కలిసి యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి జగన్ మోహన్ రాజు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బిసిలంటూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడటం తప్ప వారికి చేసింది శూన్యమని అన్నారు. తెలుగుదేశం పార్టీలో బిసిలకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు కొవ్వూరు సుబ్రమణ్యం నాయుడు, ఒంటిమిట్ట నేతలు శివారెడ్డి, హరినాథరెడ్డి, మాజీ ఎంపిపి లక్ష్మి నారాయణనాయుడు, మామిళ్ల హరి, మోడగుల నరసింహులు, సిద్ధవటం నేతలు గాలి సుబ్బయ్య, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఏపికి పట్టిన దరిద్రం సీఎం జగన్

పులివెందుల టిడిపి అభ్యర్థి రవీంద్రనాథ్‌రెడ్డి

వేంపల్లె ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పట్టిన దరిద్రం సిఎం జగన్ అని పులి వెందుల టిడిపి అభ్యర్థి మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి ఘాటుగా విమర్శిం చారు. మంగళవారం ఆయన టిడిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా, రాప్తాడులో జరిగిన సిద్ధం బహిరంగ సభకు సంబంధించి ఎక్కడ చూసినా సిద్ధం పేరుతో పోస్టర్లు వెలువడ్డాయి.. మేమడుగుతున్నాం సిఎం జగన్ దేనికి నువు సిద్ధమని ప్రశ్నించారు. ఇంకా ఏమి మిగిలిందని సిద్ధం.. సిద్ధం అంటూ బహిరంగ సభలు నిర్వహిస్తున్నావని నిలదీశారు. రాష్ట్రంలోని ప్రజా వేదికలు కుల్చేందుకు సిద్ధమా!, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని లేకుండా చేశా వని..ఇంకా అమరావతిని, పోలవరం ప్రాజెక్టు నాశనం చేసేందుకు సిద్ధమా! అని మండిపడ్డారు. గతంలో రైతులకు ఇన్సూరెన్స్, డ్రిప్ పరికరాలు అందేవని.. ఇప్పుడు ఏ ఒక్కటి రావడం లేదని.. అవేవి రాకుండా రైతులను నాశనం చేసేం దుకు సిద్ధమా అంటూ సిఎం జగన్‌పై తీవ్రంగా ధ్వజమెత్తారు. నాసిరకం మద్యంతో అనేక కుటుంబాలు లివర్ వ్యాధుల బారిన పడుతున్నారని.. అందుకు సిద్ధమా అని ప్రశ్నించారు. ప్రజలు మిమ్మల్ని లోటస్ పాండ్‌కు పంపిచేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, ఎన్ఎస్ దర్బార్, ఎస్పి జయచంద్రారెడ్డి, రామగంగిరెడ్డి, రమేష్, రవి కుమార్, వీరభద్ర, మహమ్మద్, డక్కారమేష్, మడక శ్రీను, షరీఫ్, వేమకుమార్ పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శంవాలంటీర్ వ్యవస్థ

చిట్వేలి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

దేశానికి ఆదర్శంగా వాలంటీర్ వ్యవస్థ పని చేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన సవరణ చట్టం బోర్డు మెంబర్ వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లిశెట్టి వెంకటరమణ అన్నారు. మంగళవారం ఆయన పాత్రికేయుల సమా వేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మాయమాటలు చెబుతున్నారని గతంలో ప్రజలకు చేకూరిన లబ్ది శూన్య మని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఒక పెద్ద కొడుకుగా, మేన మామగా, అన్నగా, మనవడిగా, తమ్ముడిగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. నవరత్నాల పేరుతో అన్ని వర్గాల పేద ప్రజలకు, అర్హులకు న్యాయం జరిగిందని ఆయన పాలన దేశానికే ఆదర్శమని వచ్చే ఎన్నికల్లో ఆయనను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవడం ప్రజలందరి బాధ్యత అని పేర్కొన్నారు. గతంలో తెదేపా ప్రభుత్వం మహిళలను అప్పుల పాలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు ముందు కెళ్తున్న ముఖ్యమంత్రిని ఆశీర్వదించాలని ఆయన కోరారు.

4వ డివిజన్‌లో టీడీపీలో 200 మంది చేరిక

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

కడప నగరంలోని 4వ డివిజన్ చలమారెడ్డిపల్లిలో కొమ్మిహను మంత్ నాయుడు, తెల్లపాటి శివరామకృష్ణ నాయుడు ఆధ్వ ర్యంలో తెలుగుదేశం పార్టీలో పెద్ద ఎత్తున 200 మంది చేరారు. మంగళవారం టీడీపీ కడప పార్ల మెంటు ఇన్‌ఛార్జి శ్రీనివాసులురెడ్డి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి, జనసేన నాయకులు సుంకర శ్రీనివాస్, టీడీపీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, శివ కొండారెడ్డి, పాత కడప కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాధవిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకునేం దుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టో వివరించారు. తెదేపాలో శ్రీనివాసులు, నాగసుబ్బన్న, నాగరాజు, రాయచోటి శ్రీకాంత్, తెల్లపాటి చిన్నయ్య నాయుడు, దాస్, శాంతి నగర్ గోవిందు చేరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరిపై దాడి.. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

– బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు

జమ్మలమడుగు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణ మీద కొంత మంది దాడి చేయడం ప్రజా స్వామ్యానికి గొడ్డలిపెట్టని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. జమ్మలమడుగు పట్టణం 7వ వార్డు పరిధిలోని ఎస్సీ కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ బహిరంగ సభలో దాడి జరిగితే ఆయన ఇంత వరకు స్పందించక పోవడం దారుణమన్నారు. దాడి చేసిన వారికి కఠినంగా శిక్షించి ఫొటో గ్రాఫర్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంద వరం పుష్పరాజు, రాజశేఖర్, నాగరాజు, పెద్దులయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకుందాం

కమలాపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వశాఖ నెహ్రూ యువకేంద్ర ఆదేశాల మేరకు మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కమలా పురం పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఓటు హక్కుల గురించి ప్రజాస్వామ్యంలో ఓటు విలువ తెలియజేస్తూ ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కమలాపురం మండల తహ సీల్దారు ఎంఆర్ఓ సుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ రాముడు, డిప్యూటీ తహసీల్దారు అహల్యా, కళాశాల ప్రిన్సిపల్ డా.వెంకటేశ్వర్లు, ట్రస్ట్ ఛైర్మన్ జూటూరు విజయ్‌కుమార్ పాల్గొన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ట్రస్ట్ ఛైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ యువత ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.

నూతన ఒరవడికి శ్రీకారం వాలంటరీ విధానం

– వాలంటరీల సత్కార సభలో ఎమ్మెల్యే కొరముట్ల

చిట్వేలి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

గ్రామ సచివాలయాలను నెలకొల్పి వాలంటరీ విధానాన్ని ప్రవేశపెట్టి రాష్ట్ర పరిపాలనలో నూతన ఒరవడికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం చిట్వేలి ఎంప

తెదేపాలో భారీ చేరికలు

– కిశోర్‌కుమార్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ నాయకులు

కలికిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సమక్షంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం కేవీ పల్లి మండలం తీతాగుంటపల్లె గ్రామానికి చెందిన గొర్ల శంకర ఆధ్వర్యంలో తుమ్మలవారిపల్లెకు చెందిన 30 వైసీపీ కుటుంబాలు మంగళవారం నగిరి పల్లిలో నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. వారందరికి కిశోర్‌కుమార్‌రెడ్డి తెదేపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ అరాచకాలపై విసుగు చెంది తెదేపాలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధిపీలేరు నియోజకవర్గం అభివృద్ధి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందనే నమ్మకంతో పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిశోర్, మాజీ సర్పంచ్ నారాయణ నాయుడు, గ్యారెంపల్లి మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి, నాయకులు టి.జయశంకర్ నాయుడు, వెంకటరమణ, చిన్నవెంకటరమణ, సురేంద్ర, సుందర్, నాగమల్లయ్య, శంకర్ పాల్గొన్నారు.

ఈనెల 22న కలికిరిలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 177వ వర్ధంతి

కలికిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

మండల కంద్రంలోని ధరణి హోటల్ ప్రాంగణంలో ఈనెల 22వ తేదీ రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 177వ వర్ధంతి కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి రెడ్డి జేఏసీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెడ్డి జేఏసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు.

కొటాలలో జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమానికి రోగులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సహదేవరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. డా.ఆశాలత బృందం రోగులకు వైద్య సేవలు అందించి ఆరోగ్య సూత్రాలు పాటించాలని తగు సలహాలు, సూచనలు చేశారు. ఎంపీడీవో కృష్ణమూర్తి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష నిరుపేదల పాలిట ఓ వరమన్నారు. పైసా ఖర్చు లేకుండా వైద్యం పొందడం సంతోషదాయకమన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఏవో ఆనంద్‌కుమార్, కార్యదర్శి నరసింహులు, ఫార్మాసిస్ట్ వేమారెడ్డి, వైద్య బృందం, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మీ సమస్యల పరిష్కారానికి ఆదరించండి

– రాజంపేట పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి ఆనంద్ యాదవ్

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భాగమైన పడమటి మండలాలు దశాబ్దాలుగా కరువు బారిన పడి రైతులకు గిట్టుబాటు ధర కూలీలకు జీవనోపాధి లేక విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లేక అన్ని రంగాలుగా వెనకబడింది.ఈ సమస్యలపై ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా పట్టించుకున్న పాపాన పోలేదు. అందుకే మన సమస్యలు మనమే పరిష్కరించుకోవాలని నిస్వార్థంగా రాజంపేట పార్లమెంటు ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి పార్లమెంటులో మన వెనకబాటుతనాన్ని గుర్తించేలా గళం విప్పి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటు పరిధిలోని తంబళ్లపల్లె మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

మదనపల్లె జిల్లా సాధన కోసం ర్యాలీ

జెండాఊపి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

మదనపల్లె, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

మదనపల్లె జిల్లా సాధన కోసం అఖిలపక్ష నాయకులు పట్టణంలో మంగళవారం ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ జెండా ఊపి పట్టణంలోని బాలాజి నగర్‌నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమేష్ మాట్లాడతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మదనపల్లెను జిల్లాగా ప్రకటిస్తామని ఈ విషయాన్ని ఇదివరకే మినీ మహానాడులో నారా చంద్రబాబునాయుడు, యువగళం పాదయాత్రలో నారాలోకేష్ హామీ ఇచ్చారన్నారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాల ఆగడాలకు ముగింపు పలికే సమయం ఆసన్నమైందన్నారు. జిల్లా సాధనకై బహుజన సేన రాష్ట్ర శ్రీచందు, జనసేన నాయకులు శ్రీరామ రామాంజునేయులు ఆధ్వర్యంలో దాదాపు 100బైకులతో ర్యాలీగా పట్టణంలోని బయలుదేరి సమరబేరీల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలననో హరిహరణ్, నాని జగదీష్‌బాబు,సుప్రీం హర్ష, సోను, గణేష్, గంగాధర్, ధరణి, నవాజ్, అశ్వత్, కప్పల శంకర్, యాసీన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం

పీలేరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్తః

పట్టణంలోని తిరుపతి మార్గంలో గల ఎస్‌వీఆర్ కళ్యాణమండపంలో బుధవారం వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించబడుతుందన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట పార్లమెంటు సభ్యులు గౌరవనీయులు పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి, మాజీ శాసన సభ్యులు జీవి.శ్రీనాథరెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, ముస్లీం మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్‌లు పాల్గొననున్నారు. కావున వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు , ఎంపీపీ, జడ్పీటీసీ , ఎంపీటీసీలు, సర్పంచిలు, వార్డుమెంబర్లు, గహసారథులు, సచివాలయ కన్వీనర్లు అందరూ పాల్గొనాలని మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి కోరారు.

నేడు అంగళ్ళులో ఉరుసు

కురబలకోట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

కురబలకోట మండలం అంగళ్ళులో బుధవారం రాత్రి హజరత్ సయ్యదీనా షేక్ అబ్దుల్‌ఖదర్ జిలాని పీరాన్‌పీర్ గౌసుల్ ఆజాం దస్తగీర్ ఉరుసు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నబీసాబ్ తెలిపారు. బుధవారం రాత్రి గంధం, గురువారం ఉరుసు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గురువారం రాత్రి ఖవ్వాలి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వైసిపి ఇన్‌చార్జ్ నిస్సార్‌ను కలిసిన వైసిపి నాయకులు

రామసముద్రం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

రామసముద్రం మండల వైసిపి కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి, ఊలపాడు వైసిపి నాయకులు నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్‌ను కలసి పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ఆయన స్వగృహంలో ఆయనను కలసి మూగవాడి పంచాయితీ, మండల స్థితిగతులపై వివరించారు. నిస్సార్‌అహ్మద్‌ను కలిసిన కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి, వైసిపి నాయకులు ఎర్రప్పల్లె లింగారెడ్డి, వైసిపి యువ నాయకులు తిమ్మారెడ్డి,న గొల్లపల్లె మున్వర్‌సాబ్, రెడ్డప్పరెడ్డి, చైతన్నకుమార్‌రెడ్డి, నారాయణరెడ్డి, గోపినాథ్‌రెడ్డి,రమణారెడ్డి, నారాయణరెడ్డి,ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

న్యాయం కోసం ప్రశ్నిస్తే కేసులా...?

తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు

మదనపల్లె, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

రమ్య కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని ప్రశ్నిస్తే తమపైనే కేసులు విధించడం ఎంతవరకు సభబు కాదని రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 2021లో రమ్య హత్యకేసులో భాగంగా జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని రమ్యకు న్యాయం చేయాలని శ్రీరామ్‌చినబాబు ఆధ్వర్యంలో పోరాటాలు చేశారు. ఆరోజు పోలీస్‌స్టేషన్ ముట్టడి, క్యాండిల్‌ర్యాలీ వంటి కార్యక్రమాలు చేసినందుకు అక్రమ కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు నాదేండ్ల అరుణ్‌తేజ, విజయమ్మ, శ్రీనాద్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, అయూబ్‌ఖాన్, బాబ్‌జాన్, ముక్తియార్ మంగళవారం కోర్టుకు హాజరైన వారిలో కలరు.

ఆర్టీసి బస్టాండు మార్గంలో గుంతలు పూడ్చివేత

మదనపల్లె, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

ఏపి ఎన్ యుఎఫ్ చే మంగళవారం ఆర్టీసి బస్టాండుకు మార్గంలోని గుంతలను పూడ్చారు. ఈ సందర్భంగా టీమ్ సభ్యులు ప్రణయ్ మాట్లాడుతూ పట్టణంలోని బస్టాండు మలుపులు వద్ద ప్రమాదాలు జరుగుతుంటాయిని ఈ పరిసర ప్రాంతాల్లో పలు ఆసుపత్రులు, విద్యాసంస్థలు, హోటల్స్ వంటి వాటిలో పాదచారాలు, వాహనదారులు రద్దీగా ఉంటోంది. తరచూ ప్రమాదాలు జరుగుతుండేవి దీనిని దృష్టిలో పెట్టుకొని స్పీడ్‌బేకర్లు, గుంతలను సొంత నిధులో పూడ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీమ్ సభ్యులను అభినందించారు.

వైసిపిలో మదనపల్లెకు తీవ్ర అన్యాయం

రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి

మదనపల్లె, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

వైసిపి ప్రభుత్వంలో మదనపల్లెకు తీవ్ర అన్యాయం జరిగిందని జనసేన రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి ఆరోపించారు. మంగళవారం మదనపల్లె జిల్లా సాధనకోసం అఖిలపక్ష నాయకులు ఆధ్వర్యంలో ఏస్టేట్ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలతో పాటు ముఖ్యమంత్రి మదనపల్లె ప్రాంతానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. జనసేన, టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించడం ఖాయమన్నారు.కార్యక్రమంలో జంగాల శివరామ్, సనావుల్లా, గ్రానైట్‌బాబు, చంద్రశేఖర్, గంటికోట లోకేష్ నాగరాజు, శంకర్, నరేష్ పాల్గొన్నారు.

గర్భిణీని ఆదుకొన్న హెల్పింగ్‌మైండ్స్

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

నిండు గర్భంతో ఉన్న భార్యను భర్త బస్టాండులో వదలి వెళ్ళిన సంఘటన సోమవారం రాత్రి కొత్త కోటలో వెలుగుచూసింది. కర్నాటక రాష్ట్రం చేలూరుకు చెందిన దివ్యాంగురాలైన గంగ(35) బస్టాండులో ఉండడంతో మదనపల్లెకు చెందిన హెల్పింగ్‌మైండ్ సంస్థ అధ్యక్షులు అబూబక్కర్ సిద్దిక్ జోక్యం చేసుకొని సంస్థ సభ్యులతో జిల్లా ఆసుపత్రిలోని ప్రసూతి వార్డుకు తరలించారు. ఆమె వైద్యఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థికసాయం అందించి ప్రసవ సమయంలో ఇబ్బందులు పడకుండా బట్టలు, ఇతరాత్ర సామాన్లు అందించారు. దీంతో హెల్పింగ్ మైండ్ సభ్యులను పలువురు అభినందించారు.

పాఠశాలకు ప్రహరీని నిర్మించాలని తల్లిదండ్రుల వేడుకోలు

బద్వేలు ,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో శీలంవారిపల్లె ప్రాథమిక పాఠశాలకు ప్రహరీని నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతి పాఠశాలకు ప్రహరీగోడతో పాటు కనీస సౌకర్యాలు కల్పించడం మంచి విషయమే అయినప్పటికీ తమ పిల్లలు చదువుతున్న పాఠశాలకు ఇంతవరకు ప్రహరీలేని కారణంగా పాఠశాల ఆవరణలోకి కుక్కలు, పందులు, పాములు సంచరిస్తున్నాయని వాపోయారు. వీటి కారణంగా తమ పిల్లలకు ఎప్పుడు ఏ అపాయం జరుగుతుందోనని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గోడను ఏర్పాటు చేయాలని కోరారు.

22న కలికిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కలికిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

కలికిరి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈనెల 22న గురు వారం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు.సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు, సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

ఆర్టీసీ నల్లగుట్టలో తీరిన తాగునీటి సమస్య

పీలేరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్తః

పట్టణంలోని ఆర్టీసీ నల్లగుట్ట ప్రజలకు తాగునీటిని సరఫరా చేయడానికి ఆర్టీసీ నల్లగుట్టలో పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా పూజా కార్యక్రమంతో పీలేరు సర్పంచి జీనత్‌షఫీ ఆధ్వర్యంలో బోరు వేయించారు. సుమారు నాలుగు ఇంచుల నీరు పడటంతో ఆర్టీసీ నల్లగుట్టలోని ప్రజలు అందరూ ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సతీష్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ యూత్ నాయకులు ఎస్ఎం జావిద్, పశ్చిమ రాయలసీమ జిల్లాల మహిళా జోనల్ ఇన్‌చార్జి మహితానంద్, ఎంపీ పీఆర్‌ఓ ఉదయ్, ఏపీటూరిజం మెంబర్ షాకిర్, సచివాలయ కన్వీనర్‌సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుబద్రకు ప్రీడమ్ చాంపియన్ అవార్డు ప్రధానం

మదనపల్లె, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

గ్రామజ్యోతి సొసైటి పౌండర్ సుబద్రకు మూమెంట్ గ్లోబల్ ఫౌండేషన్ వారిచే అరుదైన ఆత్మీయ గౌరవం ప్రీడమ్ చాంపియన్ అవార్డు ప్రధానం చేశారు. గ్రామ జ్యోతి సొసైటి ఆధ్వర్యంలో 2023లో వాక్‌పర్ ప్రీడమ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన 30వేల మంది ప్రజలుకు మానవ అక్రమ రవాణాకు సంధించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో 30 మంది ఎన్‌జిఓలతో ముంబైలో విజన్ రిస్కు 25 వార్షికోత్సవానికి ఆహ్వానం అందింది. ఇందులో ప్రీడమ్ చాంపియన్ అవార్డు లభించడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ అవార్డు అందించిన ఎన్‌జిఓ, పోలీస్, జ్యుడిషియల్, ఐసిడిఎస్‌శాఖలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డును 30వేల మందికి అంకితం చేస్తున్నట్లు గ్రామజ్యోతి సొసైటి పౌండర్ సుబ్రద తెలిపారు.

సిఎం కుర్చీ విలువ దిగజార్చిన జగన్

సురేంద్రయాదవ్

కురబలకోట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రజలను అబద్దాలతో ఏమార్చి సిఎం కుర్చీకే జగన్‌మోహన్‌రెడ్డి విలువ లేకుండా చేశారని టిడిపి రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ ఆరోపించారు. మంగళవారం ఆయన అంగళ్ళులోనే టిడిపి పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ నవరత్నాలు నవమోసాలు అయ్యాయన్నారు. మద్యనిషేదం చేసి ఓట్లు అడుగాతన్న హామీపై మాట తప్పారని ఆరోపించారు. సంక్షేమ పథకాలకు సవాలక్ష ఆంక్షలు వాస్తవం కాదా అన్నారు. 99శాతం హామీల అమలు నిజమైతే బహిరంగ చర్చకు సిద్దమా అని సవాల్ విసిరారు. అన్నా క్యాంటిన్, చంద్రన్న భీమా లాంటి 130 సంక్షేమ పథకాలు రద్దు చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించింది వాస్తవం కాదా అన్నారు. ఇది సామాజిక న్యాయం గొంతు కోయడమే అన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేశారని ఆరోపించారు. వైసిపి హాయంలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు.కార్యక్రమంలో వెంకటరమణరెడ్డి, శివ, కేసిరామచంద్ర, బొగ్గుభాస్కర్, శంకర్‌రెడ్డి, జీవరత్నం పాల్గొన్నారు.

క్లౌడ్ కంప్యూటింగ్‌తో ఉద్యోగ అవకాశాలు

కురబలకోట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :



క్లౌడ్ కంప్యూటింగ్‌తో అపరమితమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెన్నైకు చెందిన యాడమ్స్‌బ్రిడ్జి గ్లోబుల్ సీనియర్ మేనేజర్ డి.ఆనంద స్వరూప్‌కుమార్ అన్నారు. మంగళవారం మిట్స్ కళాశాలలో అమేజాన్ హెల్త్ సర్వీస్‌తో క్లౌడ్ కంప్యూటింగ్‌పై మూడు రోజులు పాటు హ్యాండ్‌సన్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆకర్షణీయమైన కేరీర్ ఆప్షన్‌లో క్లౌండ్ కంప్యూటింగ్ ఒకటిగా నిలుస్తుందని వ్యాపారాలు ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడంలో భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా సాంకేతికమని అంచిపుచ్చుకోవడంలో క్లౌడ్ కంప్యూటింగ్ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు.శిక్షణా కార్యక్రమంలో సమర్థవంతంగా చేయడానికి అవసరనమైన ఆచరాత్మక నైపుణ్యాలు విద్యార్థులను సన్నద్ధం చేయడానికి దోహడం పడుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి కల్పన,కోఆర్డినేటర్ అనీల్‌కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

102 ఏళ్ళ రైతు మృతి

రామసముద్రం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

మండలంలోని రాగిమాకులపల్లె గ్రామంలో పి.వీరప్ప(102) అనే రైతు మంగళవారం మృతి చెందాడు. మృతిచెందిన వీరప్ప తన పనులు తానే చేసుకుంటూ ఉండేవారని పలువురు తెలిపారు. గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందాడు. వీరికి గంగిరెడ్డి, రమణ, నాగరాజు ముగ్గురు కుమారులు, కోడలు మనవళ్ళు మనవరాలు కలరు. ఈయన మృతితో రాగిమాకులపల్లెలో విషాదచాయలు అలుముకొన్నాయి.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఎంతో కీలకం

బద్వేలు ,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఎంతో కీలకమని, ప్రతి ఓటరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక కన్వీనర్ కె. ఆంజేయులు, జిల్లా కన్వీనర్ ఓబయ్యలు పేర్కొన్నార. మంగళవారం గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి అవకతవకలు తలెత్తకుండా , అసాంఘీక శక్తులను అరికట్టి ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు నిర్వహించారు. గెలుపు ఓటములు సహజమని పోటీచేసే అభ్యర్థు సామరస్యంతో మెలగాలన్నారు.

రాప్తాడులో సిద్ధం సభ విజయవంతం

రామసముద్రం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

రాప్తాడులో గత రెండు రోజుల క్రితం జరిగిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి భారీ బహిరంగసభ పెద్దఎత్తున విజయవంతం కావడంతో సింగల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి హర్షం వ్యక్తం చేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల నుండి వేలాది మంది వైసిపి నాయకులు మండల పార్టీ కన్వీనర్లు, జడ్పిటిసి, ఎంపిపి, వైఎస్ ఎంపిపిలు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్స్, సచివాలయ కన్వీనర్లు కార్యకర్తలు అభిమానులు వేలాది మందిగా తరలివచ్చి ఈ సభను విజయవంతం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా మండల నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

విలేకరిపై దాడిని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు క్రాస్ రోడ్డులో ఉన్న డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాలు విలేకరులు చేపట్టారు. రాప్తాడులో జరిగిన ఆంధ్రజ్యోతి విలేకరిపై దాడికి నిరసనగా మంగళవారం ఈ ధర్నా కార్యక్రమం చేపట్టారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా డా.బీఆర్ అంబేద్కర్ రాసిన హక్కులను కాలరాస్తూ రౌడీయిజం ప్రదర్శిస్తూ అడవుల్లో ఉండే మృగాల్లాగా సమాజంలో మనుషులు ప్రవర్తిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దలిత నాయకులు వాలంరెడ్డి మల్లికార్జున, సమతా సైనికుల నాయకులు చౌడవరం సుబ్బ నరసయ్య, సీపీఐ నాయకులు జ్యోతి, చిన్నయ్య, నాగమ్మ, పాత్రికేయులు చంద్రశేఖర్, హరినాథ్, నాగేష్, ఈశ్వరయ్య, చంగలరెడ్డి, కొంత మంది ప్రజా సంఘాల నాయకులు పెంచలయ్య, జెట్టి చిరంజీవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడిచేసిన వారిపై చర్యలు చేపట్టాలి

బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

ప్రజలకు, అధికారులకు వారధిగా పనిచేసే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న విలేకర్లపై దాడి చేయడం హేయమైన చర్య అని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని అన్నారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి పత్రిక ఫోటో గ్రాఫర్ శ్రీకృష్ణపై అనంతపురంలో జరిగిన వైఎస్సార్‌సీపీ పార్టీ సిద్దం కార్యక్రమంలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మీడియా కీలకపాత్ర వహిస్తుందని ప్రజాస్వామ్యంలో నాలుగవ స్థంబం మీడియా అని అలాంటి మీడియాకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వాలు మారిన సమస్యలను ప్రజల దృష్టికి తెచ్చే తరుణంలో ఇలాంటి దాడులు, ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. ఫోటోగ్రాఫర్ జర్నలిస్టుపై దాడిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

10, ఇంటర్‌లోమంచి ఫలితాలు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

మార్చిలో జరిగే 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఏపీ మోడల్ స్కూల్లో 11వ వార్షికోత్సవ ఇంటర్ పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్లో పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం అందించడం ఓ వరమన్నారు. పరీక్షలకు సమయస్ఫూర్తితో సన్నద్ధమై మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగయ్య, అధ్యాపకులు నిత్యపూజయ్య, సుధాకర్ రాజ్‌కుమార్, సుజాత, శ్రీనివాసులు, విజయ కుమారి, అరుణ్‌కుమారి, శ్రీకళ, భారతి, ప్రసాద్, పీడీ సోమశేఖర్ నాయక్, సుధీర్, రసూల్, రాజేశ్వరి, సురేష్, ఉమామహేశ్వరి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు సంఘాలుగా ఏర్పడితే అధిక ప్రయోజనాలు

వేంపల్లె, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ః

రైతులు సంఘాలుగా ఏర్పడితే అధిక ప్రయోజనాలున్నాయని పలువురు పేర్కొన్నారు. సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో

టికెట్ ఇవ్వకపోతే మా రాజీనామాలు ఆమోదించండి

– జగన్‌మోహన్‌రాజుకు పంపిన టీడీపీ రాజీనామా పత్రాలు

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

తెదేపాలో గత 15 సంవత్సరాల నుంచి ఎన్నో ఒడిదుడుకులు ఓర్చుకుంటూ అరాచకాలను అధికమిస్తూ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ టీడీపీ కోసం పని చేస్తూ పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తూ పార్టీ కార్యక్రమాలను విజయపథంలో నడిపిస్తూ పార్టీ కార్యక్రమాలను విజయపథంలో నడిపిస్తున్న రెడ్డప్పగారి రమేష్‌రెడ్డికి టికెట్ విషయంలో జాప్యం చేస్తున్నందున టీడీపీ మండల అధ్యక్షుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు టీడీపీ పార్టీకి రాజీనామాలు చేసి తమ రాజీనామాలను జిల్లా టీడీపీ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజుకు, రాష్ట్ర టీడీపీ అధిష్ఠానానికి లేఖ ద్వారా పంపామని తమ నాయకుడు రమేష్‌కుమార్‌రెడ్డికి టికెట్ కేటాయించకపోతే తమ రాజీనామాలను వెంటనే ఆమోదించాలని మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. లక్కిరెడ్డిపల్లెలోని రమేష్‌కుమార్‌రెడ్డి కార్యాలయంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ టికెట్ రమేష్‌రెడ్డికి ప్రకటించాలని లేనిపక్షంలో తమ రాజీనామాలు ఆమోదించాలన్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల మోహన్‌రెడ్డి, నాగేంద్రరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఉమాపతిరెడ్డి, శంకరపు జయరామ్, అజంతుల్లా, వేమిరెడ్డి రవిరెడ్డి, వాసుదేవుడు, వెంకట రామరాజు, లక్ష్మీనారాయణ తదితరులు రాజీనామా పత్రాలు పంపినట్లు తెలిపారు.

ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం

కడప లీగల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

ప్రపంచ సామాజిక న్యాయ ఎదినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం, లింగం, శాంరీరక వివక్షత, నిరక్షరాస్యత మరియు మతపరమైన వివక్షను తొలగించడానికి సామాజిక న్యాయం అందుబాటులోకి రావాలన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20వ తేదీన ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం పాటించాలని జనరల్ అసెంబ్లీ నవంబరు 26వ తేదీ 2007 నిర్ణయించడం జరిగిందన్నారు.క్యాక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి వెంకట సుబ్బయ్య, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ కరీముల్లా బాషా, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మునిస్వామి, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యోగయ్య, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇన్‌ఛార్జి హెడ్మాస్టర్ లక్ష్మీనారాయణ, పారా లీగల్ వాలంటరీ సురేష్, సహాయం మరియు సరోజినీ నగర్ గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు ప్రశంసనీయం

దువ్వూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

జగనన్న ప్రభుత్వంలో వాలంటీర్ల సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుగుణశ్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ప్రసంగించారు. పార్టీలకు అతీతంగా అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నేరుగా వారి ఇంటి వద్దకే తీసుకెళ్లి వాలంటీర్ల సేవలు ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. గత తెదేపా ప్రభుత్వం హయాంలో సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కిటీలు ఆమోదించే వారికే వచ్చేవన్నారు. సీఎం జగన్ పాలనలో ఎవరి ప్రమేయం లేకుండా రేషన్ కార్డు నుంచి ప్రతి పథకం అందించే స్వేచ్ఛ వాలంటీర్లకు కల్పించడం జరిగిందన్నారు. 15 గ్రామ సచివాలయ పరిధిలో వాలంటీర్లు సేవలు అమోఘమన్నారు. ప్రజా ప్రతినిధులకు లేని అధికారాలు వాలంటీర్లకున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో ఏ పథకానికి అయినా వాలంటీర్లు అందిస్తున్నారన్నారు. నవరత్నాల్లోని అన్ని పథకాలు అన్ని వాలంటీర్లు సక్రమంగా పని చేస్తున్నారన్నారు. ఎడమడకలో ఒక వాలంటీర్ ద్వారా రూ.9కోట్లుపైన పంపిణీ చేశారని ఈ పంపిణీలో ఎక్కడా అవినీతి లేదన్నారు. టీడీపీ హయాంలో అయితే సంక్షేమ పథకాలు అందజయాలన్నారు. కరోనా సమయంలో కూడా వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ఆర్థిక సాయంతో పాటు వైద్యసేవలు అందించారన్నారు. పంట నష్టపరిహారం కూడా అందజేశారన్నారు. ఇవన్నీ దృష్టిలోఉంచుకొని రాబోయే కాలంలో కూడా జగనన్న ప్రభుత్వం వచ్చేలలా చూడాల్సిన బాధ్యత వాలంటీర్లపై ఉందన్నారు. మండలంలో 259 మంది వాలంటీర్లుండగా వీరిలో ఎడమడకకు చెందిన నాగిరెడ్డి, దువ్వూరు-2కు చెందిన ప్రసాద్‌కు రూ.45వేలు సేవా వజ్ర, అలాగే సేవా రత్న కింద పెద్దజొన్నవరం చిన్న నాగమ్మ, చింతకుంట రక్కుడు, అలాగే చింతకకుంట-2కు చెందిన అపర్ణ, రాజేశ్వరి, నీలాపురం రాజశేఖర్లకు ఒక్కొక్కరికి రూ.30వేలు అందజేశారన్నారు. 252 మందికి సేవా మిత్ర కింద రూ.10వేలు మొత్తం రూ.40లక్షలు వాలంటీర్లకు వారి ఖాతాలో జమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణశ్రీ, ఎంపీపీ జయచంద్రారెడ్డి, సర్పంచ్ చెంద్రాయుడు, ఈవోపీఆర్డీ శివప్రసాద్, మండలంలోని వాలంటీర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి నివేధికలు సమర్పించాలి

డిఐఓ డాక్టర్ ఉషశ్రీ

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

ప్రైవేటు ఆసుపత్రులు, స్కాన్ కేంద్రాలు, ల్యాబ్స్, డయాగ్నిస్టోక్స్ వంటి కేంద్రాల నిర్వాహకులు ప్రతినెల విధిగా ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని జిల్లా డిఐఓ డాక్టర్ ఉషశ్రీ కోరారు. మంగళవారం జిల్లా ఆసుపత్రిలో మదనపల్లె డివిజన్ పరిధిలోని ప్రైవేటు ఆసుపత్రుల, స్కానింగ్‌సెంటర్ల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపీఏపీఎంసిఈ 2002 చట్టం పిసిపిఎన్‌డిటి చట్టం 1994 ప్రకారం ప్రైవేటు ఆసుపత్రులు, స్కాన్ సెంటర్లు, ల్యాబ్స్ వంటి కేంద్రాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారుర. అందులో కనీస సౌకర్యాలు తాగునీరు, రోగులు వేయియుండు హాల్, మరుగుదొడ్లు, వార్డులు, ఫైర్ సెఫ్టీ, ర్యాంప్, పార్కింగ్ ప్రదేశం వంటివి తప్పక నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఒ నిర్వాహకులు లలిత, మదనపల్లె డివిజన్ పరిధిలోని ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, స్కాన్ సెంటర్లు, రాజగోపాల్, ఉష సిబ్బంది అమర, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయుల వసతిగృహాన్ని తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి

బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహాన్ని మంగళవారం సీనియర్ సివిల్ జడ్జి పద్మశ్రీ , అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి గాయత్రిలు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆశ్రమంలోని వసతలును పరిశీలించి అక్కడే ఉన్న వృద్ధులకు ఏవైనా సివిల్ సమస్యలు ఉన్నట్లయితే అర్జీలు సమర్పించాలని కోరారు. వారి సమస్యలపై ప్రీ లీగల్ సెల్ ద్వారా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ పిడతల రవికుమార్‌కు సలహాలు, సూచనలు ఇస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల్ లీగల్ అథారిటి సర్వీసెస్ బృందం పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరామాపురం మహా పుణ్యక్షేత్రంలో ఉత్తర ద్వార దర్శనం

కమలాపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

కమలాపురం మండల పరిధిలోని శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో భీష్మ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీమహాలక్ష్మీ సమేత మోక్ష నారాయణస్వామిని దర్శించుకునేందుకు వేకువ జామునుంచే భక్తులు బారులు తీరారు. ఉదయం 10 గంటల నుంచి శ్రీ అనపాటి నాగరాజు గురూజీ దివ్య ఆశీస్సులతో సిద్ధ సమాధి యోగ కడప శాఖ ఆధ్వర్యంలో పంచముఖి గాయత్రి మహాయజ్ఞం దిగ్విజయంగా అశేష జనవాహినితో ప్రారంభించి చివరిగా పూర్ణాహుతితో యజ్ఞాన్ని ముగించారు. మాఘమాసంలో హరిమర దేవతామూర్తులు నిత్య కలల్యాణ మూర్తులుగా వెలసిన ఈ ఆలయంలో శుక్ల ఏకాదశికి ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడంతో పాటు పంచముఖి గాయత్రి మాత మహా యజ్ఞంలో పాల్గొనడం వల్ల సకాల బాధలు సమస్యలు తొలగి మానవాళి అందరికీ సుఖ సంతోషాలతో పాడి పంటలతో అత్యంత శుభ ఫలితాలు చేకూరుతాయి. మహా హారతి తరువాత ఆలయ ప్రధాన సేవకులు డా.కాశీభట్ల సత్య సాయినాథ్‌శర్మ ఆధ్వర్యంలో ఉత్తర ద్వార దర్శనానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.

సూపర్ సిక్స్ పథకాలతో తెదేపా-జనసేన గెలుపు తథ్యం..!

జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

పీలేరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్తః

పీలేరు మహానాడులో తెదేపా అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతో వచ్చే ఎన్నికల్లో తెదేపా గ్రాండ్ విక్టరీ సాధించడం తథ్యమని తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని గూడరేవుపల్లెలో కార్యకర్తలతో కలిసి నూతనంగా నిర్మించిన ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. గూడరేవుపల్లెలో తెదేపా శ్రేణులతో కలిసి జెండా ఆవిష్కరించారు. మర్రిమాకులపల్లె తాండా, పుట్టావాండ్లపల్లె, రామానాయక్‌తాండా, గూడరేవుపల్లెల్లో బాబుషూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశక్తి, అన్నదాత, యువగళం, బీసీలకు రక్షణ చట్టం ఇంటింటికి మంచినీరు, పూర్‌టు రిచ్ పథకాలకు రాష్ట్ర ప్రజల్లో అపూర్వ ఆదరణ లభిస్తోందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి మినీ మేనిఫెస్టో సూపర్‌సిక్స్ పథకాలు గురించి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివద్ధికి వనరులు సష్టించడం చేతగాక మోసపూరిత పథకాలతో పై నుంచి పండును చేతిలో పెట్టి కింద నుంచి రసాన్ని పిండి పిప్పి చేస్తున్న విధానంతో భావితరాలకు భరోసా ఇవ్వలేని పాలనకు ప్రజలే నిర్ణయిస్తారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతిలో అన్ని రంగాల్లో మోసపోయిన రాష్ట్ర ప్రజలకు ధైర్యం చెప్పేందుకు తాము భవిష్యత్తుకు భరోసా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు సీఎం అయితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా జనసేన విజయానికి కషిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తెదేపా-జనసేన నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రజలు పాల్గొన్నారు.

వాలంటీరు వ్యవస్థ దేశానికే ఆదర్శం

పులివెందుల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ః

మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వాలంటీరు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, సివిల్‌సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనరు రమణారెడ్డి ఏర్పాటు చేసిన వాలంటీర్లకు సేవా పురస్కారాలు ప్రదానోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం వాలంటీర్ల ద్వారానే సాధ్యమైందన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా వాలంటీరు వ్యవస్థ ద్వారా లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా వాలంటీర్లు ప్రజాసేవ చేశారన్నారు. గతంలో పెన్షన్ పొందేందుకు లబ్ధిదారులు పడిగాపులు కాసేవారని, ప్రస్తుతం కోడికూయక ముందే పెన్షన్ ఇంటివద్దకు చేరుతోందన్నారు. అనంతరం వాలంటీర్లకు సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర పురస్కారాలు అందించి సన్మానించారు.కార్యక్రమంలో జేసీఎస్ ఇన్‌ఛార్జి పార్నపల్లె కిషోర , కోడిరమణ, రంగనాయకులు, ఖాదర్‌బాసా, కోఆప్షన్ సభ్యుడు దాసరి చంద్రమౌలి, దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

వేంపల్లె, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ః

మహిళలు అన్నిరంగాల్లో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని వైద్యులు డాక్టర్ ఎస్ ఎఫ్ బాషా అన్నారు. మంగళవారం వేంపల్లెలోని అక్షర బాలికల జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కరస్పాండెంట్ వి.విజయభారతి ఆధ్వర్యంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. కళాశాలలో విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి సందడి చేశారు. డాక్టర్ ఎస్ఎఫ్ బాషా మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సేవాగుణం, దేశభక్తి, జాతీయ సమైక్యత, తల్లిదండ్రుల పట్ల విలువ, కలిగి ఉండాలని తెలిపారు.విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, విద్యార్థి జీవితంలో వారికి అందించిన విలువలపై మనదేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. నైతిక విలువలు జీవితంలో అన్ని నిర్ణయాలకు మార్గం సుగమం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చందన, వైద్యులు డాక్టర్ షహీన, డాక్టర్ అన్వర్, డాక్టర్ సుఫియా, డాక్టర్ మెహతాబ్, విద్యావేత్త ముబీనా పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫాలను సద్వినియోగం చేసుకోండి

– జిల్లాలో 356 మందికి కళ్యాణమస్తు, షాదీ తోఫా కింద రూ. 2.91 కోట్ల నగదు అకౌంట్లలో జమ – జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

రాయచోటి, ఫిబ్రవరి 20, ప్రభాత వార్త :

పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా కింద అక్టోబర్, డిసెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న 10,132 మంది అర్హులైన లబ్దిదారులకు రూ. 78.53 కోట్ల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమాని రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్, పిడి డిఆర్‌డిఎ సత్యనారాయణ , డిడి సోషల్ వెల్ఫేర్ జాకీర్ హుసేన్, వెనుకబడిన తరగతుల జిల్లా అధికారి సందప్ప, లబ్దిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ పేద కుటుంబాల తల్లిదండ్రులకు వారి పిల్లల పెళ్లిళ్లు ఆర్థిక బారం కాకూడదని, వారిని ఆర్థికంగా ఆదుకోవడం కోసం వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకాలు కేవలం ఆర్థిక సాయం కోసం మాత్రమే కాకుండా ఆడ పిల్లలకు చదువు యొక్క విలువను కుటుంబాలకు తెలియజేసేందుకు కూడా ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లాలోని 356 మంది అర్హులకు సంబంధించి రూ. 2.91.15.000 రూపాయాల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు.

కళ్యాణమస్తు, షాదీ తోఫా వివరాలు

ఎస్సీ, ఎస్టీలు-రూ. 1.00.000, ఎస్సీ, ఎస్టీ కులాంతర వివాహం- రూ. 1.20.000, బిసిలు-రూ.50.000,బిసి కులాంతర వివాహం-రూ. 75.000, మైనార్టీలు - రూ. 1.00.000, వికలాంగులు - రూ. 1.50.000, గుర్తించబడిన భవన నిర్మాణ కార్మికులు - రూ. 40.000 అందించడం జరుగుతుంది.

హనుమంతునికి ప్రత్యేక పూజలు

బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి అభిషేకం, సిందూరం అర్చన, ఆకుపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలుగా ఆంజనేయులు సతీమణి మహేశ్వరి అలాగే ప్రసాదాలకు సహకరించి పెద్ది మెన్స్‌వేర్ యజమాని పెద్ది సుధాకర్, సతీమణి వసంతలక్ష్మి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే అబయాంజనేయ స్వామి వారిని పలువురు భక్తులు , భక్తి, శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయనిర్వాహకులు వివి.రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమేణ, భక్తులు పాల్గొన్నారు.

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

పులివెందుల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ః

అర్హులైన ప్రతి ఒక్కరు ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని పులివెందుల ఆర్డీవో వెంకటేశులు అన్నారు. భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్రంల సహకారంతో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ ఎస్, స్నేహిత అమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటుహక్కు ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటేశులు మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా భారత రాజ్యాంగం ప్రకారం ఓటుహక్కును పొందాలం టే భారతదేశ పౌరులుగా ఉండాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం కళాశాల నుండి పూలంగల్ల కూడలి వరకు విద్యార్థినులు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ సుధీర, పీఆర్వో బాలనారాయణ, పీవో సునీత, డాక్టర్ సుగునమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కల్పవృక్ష వాహనంపై శ్రీవారు

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ః

పులివెందుల పట్టణంలో వెలసినశ్రీపద్మావతి సమేత కల్యాణ వేంకటరమణస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వేడుకగా సాగుతున్నాయి. ఇందులో భాగ ంగా మంగళవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటరమణ స్వామి కల్పవృక్ష వాహనంపై ఆశీనులై భక్తులకు దర్శనమిచ్చారు.

పచ్చని చెట్లు -ప్రగతికి మెట్లు

బద్వేలు ,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

పచ్చనిచెట్లు ప్రగతికి మెట్లు అని బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. గుంతపల్లె గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన క్యాంపు సోమవారం నాటికి 5వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా జగనన్న కాలనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు లేకపోతే జీవరాశుల మనుగడ లేదన్నారు. చెట్లు మనిషికి ప్రత్యక్షంగా, పరక్షంగా ఉపయోగపడతాయన్నారు. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంటు రామమోహన్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఈశ్వరయ్య, దొరస్వామినాయక్, వాలంటీర్లు పాల్గొన్నారు.

కోదండరామాలయంలో వైభవంగా బీష్మ ఏకాదశి వేడుకలు

ఒంటిమిట్ట పిబ్రవరి 20 ప్రభాతవార్త:

స్థాని క కోదండరామాలయంలో మంగళవారం బీష్మ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేకువజామునే ఆలయ ఆర్చకులు వీణ రాఘవాచార్యులు. శ్రావన్, పవన్‌కుమార్, మనోజ్ కుమార్‌లు మూలవిరాట్‌లకు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో అలంకరించారు. ఆనంతరం ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. తరువాత గ్రామోత్సవం నిర్వహించారు.బీష్మ ఏకాదశి సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి కోదండ రామున్ని దర్శించుకున్నరు. ఈసందర్భంగా ఆలయ ఆదికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బ ందులు కలుగకుండా తగిన ఏర్పట్లు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆదికారులు నవీన్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి , సిబ్బంది పాల్గొన్నరు.

పేద విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటునందించాలి

:మున్సిపల్ వైస్‌చైర్మన్ సత్కరించిన మాజీ మారెట్‌యార్డు డైరెక్టర్

బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలోని రాచపూడి నాగభూషణం డిగ్రీ మరియు కళాశాల పరిపాలనాధికారిగా ఉంటూ కుల,మతాలకు అతీతంగా అనేక మంది పేద విద్యార్థులకు విద్యాభ్యాసం చేయించి వారి ఉన్నత శిఖరాలకు వెళ్లేందుకు పాటుపడిన మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి సాయికిష్ణ సేవలు అభినందనీయమని మాజీ వ్యవసాయ మారెట్‌యార్డు డైరెక్టర్ మాలేపాటి సునీల్‌కుమార్ అన్నారు. బద్వేలు పట్టణంలో ఐఐటి కళాశాల ప్రారంభోత్సవం అయిన సందర్భంగా మంగళవారం మాజీ వ్యవసాయ మారెట్‌యార్డు డైరెక్టర్ మాలేపాటి సునీల్‌కుమార్ రాచపూడి సాయికిష్ణను మర్యాదపూర్వకంగా కలిసి గజమాల, పట్టుశాలువాతో సత్కరించి స్వీట్ బాక్స్‌ను అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం సునీల్‌కుమార్ మాట్లాడుతూ బద్వేలు ప్రాంతంలో నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఈ ప్రాంతంలో విద్యార్థులు ఐటిఐ చదవాలంటే దూర ప్రాంతాలకు వెళ్లి చదవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. రోజురోజుకు పెరగుతున్న జనాభాకు అనుకూలంగా ఐటిఐ కళాశాల తీసుకురావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మునగా పద్మనాభం, బైసాని సుమంత్ పాల్గొన్నారు.

టిడిపి టికెట్ నాదే.... టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తా

– మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి, ఫిబ్రవరి 20, ప్రభాత వార్త :

రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్ నాదే, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బోస్ నగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు నాయకులు నాపై అధిష్టానానికి తప్పుగా ఫిర్యాదు చేశారని, నేను ఎప్పుడూ ప్రజలలోనే ఉన్నాని, భవిష్యత్‌లో సైతం